క్లుప్తంగా

గజ వాహనంపై స్వామి వారు



గజ వాహనంపై ఊరేగిన అనంతపద్మనాభ స్వామి

అనంతగిరి: వికారాబాద్‌కు సమీపంలోని అనంతగిరి గుట్ట శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం స్వామివారు గజవాహనంపై ఊరేగారు. ఆలయం మాడ విధుల్లో ఊరేగించి ప్రత్యేక హారతి పూజలు చేశారు.

మోమిన్‌పేటలో 76శాతం



మోమిన్‌పేట: చీమల్‌దరిలో క్యూలో నిల్చున్న మహిళలు

మోమిన్‌పేట: మండలంలోని 48 పోలింగ్ స్టేషన్‌ల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 76 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 37,707 మంది ఓటర్లు ఉండగా 28,469 మంది ఓటేశారు. దీంతో ఓటింగ్ 76 శాతంగా నమోదైంది. ఉదయం 10గంటల వరకు మందికోడిగా జరిగిన పోలింగ్ ఆ తర్వాత పుంజుకొంది. ఎలాంటి అవాంతరాలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

మర్పల్లి మండలంలో 76 శాతం



మర్పల్లి: ఓటుహక్కు వినియోగించుకున్నట్లు వేలును చూపుతున్న ప్రసాద్‌కుమార్

మర్పల్లి: మండలంలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల్లో 27 గ్రామ పంచాయతీలు, 8 అనుబంధ గ్రామాలకు చెందిన ఓటర్లు 76 శాతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు మండల ఎన్నికల మానిటరింగ్ అధికారి అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపాడు. మండలంలో 44,287 మంది ఓటర్లు ఉండగా అందులో 33,638 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగాయని తమకు సహకరించిన ఎన్నికల సిబ్బందికి, పోలీసులు, రాజకీయ పార్టీల నాయకులకు, ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపాడు.

అయ్యప్పస్వామి విగ్రహ తొడుగుకు విరాళం



నగదు అందజేస్తున్న ఆంజనేయులు గౌడ్

కుల్కచర్ల: మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయ అయ్యప్పస్వామి విగ్రహానికి కుల్కచర్ల గ్రామానికి చెందిన బండని ఆంజనేయులుగౌడ్ గురువారం రూ.2లక్షల 10వేల విలువైన వెండి తొడుగుకు నగదును అయ్యప్పసేవాసమితి కమిటీకి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్పసేవా సమితి అధ్యక్షుడు పటోళ్ల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వామ్యం కావడం సంతోషకరమన్నారు. వెండితొడుగుకు నగదును ఇవ్వడం అభినందించదగ్గ అంశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు ఈశ్వరయ్య, సతీష్, బాలయ్య, గణేశ్, వెంకటయ్య, సంగప్ప పాల్గొన్నారు.

సాయిపూర్‌లో ఆందోళన



తాండూరు టౌన్: సాయిపూర్‌లో ఆందోళనకు దిగిన కాంగ్రెస్ నాయకులు

తాండూరు టౌన్ : తాండూరు పట్టణంలోని 36వార్డులకు చెందిన ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయిపూర్ ప్రాథమిక పాఠశాల పోలింగ్ స్టేషన్‌లోకి బీఆర్‌ఎస్ అభ్యర్థి పైలట్ రోహిత్‌రెడ్డి 50 మంది అనుచరులతో వెళ్లడంతో కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కాసేపు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. అయితే కాంగ్రెస్ కార్యకర్తలను డీఎస్పీ శేఖర్‌గౌడ్ ఉద్దేశపూర్వకంగానే చెదర గొట్టారని, బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన అంతమందిని లోపలికి ఎలా పంపించారని నిలదీశారు. కాంగ్రెస్ నాయకులు, అభ్యర్థి మనోహర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.



తాండూరు టౌన్: సాయిపూర్ నంబర్‌వన్ పాఠశాలలో బారులుతీరిన ఓటర్లు



మర్పల్లి: విజయ సంకేతం చూపుతున్న కాంగ్రెస్ శ్రేణులు



స్కూటీపై పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డి

పోలింగ్ బారులు

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ కొనసాగింది. 5 వరకు క్యూలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అనుమతించారు. పలు చోట్ల ఓటర్లు బారులు తీరారు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన ఓటింగ్ సాయంత్రం ఒక్కసారిగా ఊపందుకుంది. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఆయా పార్టీ నాయకులు గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు.



మోడల్ పోలింగ్ కేంద్రంలో ఓటేసి వస్తున్న మహిళలు



దౌల్తాబాద్: ఈర్లపల్లిలో బారులు తీరిన ఓటర్లు



మర్పల్లి: బూచన్‌పల్లిలో పోలింగ్ కేంద్రం వద్ద బారులుతీరిన ఓటర్లు



బొంరాస్‌పేట: ఈవీఎం మొరాయించడంతో బారులుతీరిన ఓటర్లు



అనంతగిరి: ఓటు హక్కు వినియోగించుకున్నట్లు చూపుతున్న యువకులు



అనంతగిరి: మైలార్‌దేవరాంపల్లిలో క్యూలైన్‌లో కూర్చున్న మహిళలు



మోమిన్‌పేట: ఏన్కతలలో వీల్‌చేర్‌లో వృద్ధురాలు



పెద్దేముల్: వృద్ధురాలిని ఎత్తుకుని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నేత హర్షవర్ధన్‌రెడ్డి



బొంరాస్‌పేట: మొదటిసారి ఓటర్లు



ఇందర్‌చెడ్‌లో ఓటు వేసిన అనంతరం రోహిత్‌రెడ్డి కుటుంబ సభ్యులు



కుల్కచర్ల: ఓటుహక్కు వేసినట్లు చూపుతున్న జెడ్పీటీసీ రాందాస్, సీటీసీ రాంచందర్, నేతలు



అనంతగిరి: కొత్తగడిలో బారులుతీరిన ఓటర్లు



పూడూరు: సోమన్‌గుర్తిలో క్యూలో నిలబడిన యువకులు



బొంరాస్‌పేట: వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్తున్న సహాయకుడు



నస్కల్‌లో క్యూలో నిల్చున్న ఓటర్లు



కొడంగల్ : గోమాతకు పూజలు చేస్తున్న రేవంత్‌రెడ్డి దంపతులు



దోమ: పాలేపల్లిలో ఈవీఎంలు మొరాయించడంతో గేటు బయట నిలబడిన ఓటర్లు



దోమ: ఐనాపూర్‌లో గొడవకు దిగిన అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు



కుల్కచర్ల: కుస్మసముద్రం గ్రామంలో భారీగా వచ్చిన ఓటర్లు

మొరాయించిన ఈవీఎం



దారూరు: ఆందోళనకు దిగిన అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులను చెదరగొడుతున్న పోలీసులు

- ధారూరులోని 203 పోలింగ్ కేంద్రం ఆలస్యంగా ప్రారంభం
- గట్టెపల్లి ఓటర్ల పేర్లు చేవెళ్ల మండల జాబితాలో..

ధారూరు: మండలంలోని రాంపూర్‌తండా పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించి అరగంట పాటు ఓటింగ్ నిలిచిపోయింది. దీంతో కొత్తగా మరో ఈవీఎంను తీసుకువచ్చి పెట్టారు. మొరాయించిన ఈవీఎంలో 6 ఓట్లు పోలైన దానిని ప్యాక్‌చేసి పక్కన పెట్టారు. మండల కేంద్రంలోని 213 పోలింగ్ బూత్‌లో మాక్ పోలింగ్ తర్వాత ఈవీఎం కొద్దిసేపు మొరాయించిన వెంటనే బాగుచేశారు. ధారూరు ఓటరు లీస్ట్‌లో ఉండాల్సిన రాంపూర్‌తండాలో, గట్టెపల్లి ఓటర్లు కొందరివి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పోలింగ్ బూత్‌లో కొన్ని పేర్లు చేరడం ఓటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. అంత దూరం వెళ్లలేక, ఓట్లు వేయలేక నిస్సాహాయులుగా మిగిలిపోయారు. లక్ష్మీనగర్ తండాకు చెందిన మాణిక్‌బాయి అనే వృద్ధురాలి ఓటు గల్లంతు కావడంపై గిరిజనులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తుందని భావించిన బీఆర్‌ఎస్ కావాలని ఓటును తీయించారని ఆరోపించారు. యువతతో పాటు వికలాంగులు, వృద్ధులు ఉత్సాహంగా ఓటుహక్కును వినియోగించుకున్నారు. కేరెళ్లి బూత్‌లో ఒకరి ఓటు మరొకరు వేసి వెళ్లడంపై ఓటు వేయని ముగ్గురు ఆందోళనకు దిగారు.

నా ఓటు ఎవరో వేశారు?



తాండూరు టౌన్ : తన ఓటు ఎవరో వేయడంతో

చాలెంజ్ ఓటు డిమాండ్ చేసిన వడ్డె లక్ష్మి

వడ్డెలక్ష్మి అవాక్కయ్యింది. సాయిపూర్ ప్రాంతానికి చెందిన వడ్డెలక్ష్మి ఓటేసేందుకు అక్కడి ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రానికి వచ్చింది. అయితే, వడ్డె లక్ష్మిపేరుపై ఓటు వేశారని పోలింగ్ అధికారులు చెప్పడంతో పరేషాన్ అయ్యింది. స్థానిక కౌన్సిలర్ నీరజాబాల్‌రెడ్డికి చెప్పడంతో ఆమె లక్ష్మికి చాలెంజ్ ఓటు వేసేందుకు అనుమతివ్వాలని అధికారులను డిమాండ్ చేసింది. ఈ విషయమై ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు చెప్పడంతో ఆయన చాలెంజ్ ఓటు వేసేందుకు అనుమతిచ్చారు. దీంతో లక్ష్మి ఎట్టకేలకు ఓటు వేసింది.

వృద్ధులకు పోలీసుల సేవలు



పెద్దేముల్ మండల గోపాల్‌పూర్‌లో

పెద్దేముల్: మండలంలో ఓటేసేందుకు వచ్చిన వృద్ధులకు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు సేవలు చేశారు. వారు ఇబ్బందులు పడకుండా ఓటేసే వర కు వారి సహాయంగా ఉండి ఇంటికి పంపారు. దీంతో ఓటర్లు వారికి అభినందనలు చెబుతున్నారు.

బంట్వారం, కోట్‌పల్లిలో 78 శాతం



మాలసోమారంలో ఓటరు లిస్టును పరిశీలిస్తున్న ఎన్నికల సిబ్బంది

బంట్వారం: అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బంట్వారం ,కోట్‌పల్లి మండలాల్లో 78 శాతం పోలింగ్ నమోదైనట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ప్రవీణ్‌కుమార్ ,ఆశాజ్యోతి తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

గాజీపూర్‌లో మహిళా పోలింగ్ కేంద్రం

ఏఈఆర్‌ఓ కిషన్

పేద్దెముల్: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దేముల్ మండల ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి(ఏఈఆర్‌ఓ) కిషన్ తెలియచేశారు. మండలంలోని బుద్దారంలో మాడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో ఓటర్లుకు గులాబీ పూలు అందజేసి అవగాహన కల్పించారు. మహిళ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ శాఖ అధికారులు కూడా మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజిరెడ్డి ఎన్నికల సిబ్బందులు రాములు, సిద్దార్థతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మహిళా పోలింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కిషన్

పోలింగ్ అధికారిని తొలగించాలని ధర్నా



పెద్దేముల్: బుద్దారం ఎన్నికల కేంద్రం వద్ద గుమ్మిగూడిన ఓటర్లు

బుద్దారంలో గొడవకు దిగిన ఓటర్లు

పెద్దేముల్: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చెబుతున్న ఎన్నికల అధికారిని పోలింగ్ కేంద్రం నుంచి తొలగించాలంటూ పెద్దేముల్ మండల బుద్దారం, ఖానాపూర్ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ఓటర్లు గొడవకు దిగారు. బుద్దారం పోలింగ్ కేంద్రానికి అధికారిగా జరీనాను నియమించారు. ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధులకు, ఇతరులకు కాంగ్రెస్ పార్టీకి ఓటు చేయాలని సూచిస్తుందని వారు ఆరోపించారు. ఆమెను వెంటనే తొలగించాలని 30 నిమిషాలకు పైగా ధర్నా చేశారు. గొడవ విషయం పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం అందజేశారు. దీంతో ఏపీఓ సువర్ణను నియమించి, జరీనాను తొలగించామని అధికారులు చెప్పారు. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు అక్కడి నుంచి వెళ్లి పోయారు.

ధారూరులో 82.4 శాతం ఓటింగ్

ధారూరు: మండలంలోని 47 పోలింగ్ బూత్‌ల్లో పోలింగ్‌లో 82.4 శాతం ఓట్లు పోలైయ్యాయి. మండలంలో మొత్తం 34,544 ఓటర్లు ఉండగా 28,465 ఓట్లు పోలైయ్యాయి. ఇందులో పురుషులు 14,540 , స్త్రీలు 13,925 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గడ్డమీది గంగారం, ధారూరులో కొద్దిసేపు ఈవీఎంలు మొరాయించాయి. టెక్నీషియన్లు వాటిని సరిచేసి పోలింగ్‌ను కొనసాగించారు.